# గాలి షికారు —— ఎం. ఎస్. మూర్తి

"శేషయ్యా!"

"ప్రభూ!"

"చల్లగాలికి అలా కాసేపు తిరిగివద్దాం వస్తావా?"

"ప్రభువుల మాటకి నే నెప్పుడేనా అడ్డు చెప్పానా!—పదండి—"

"ఎటువేపు వెడదాం?"

"తమ శలవ్—ఎటు వెళ్ళినా వెళ్ల వచ్చునండి—"

"కాలినడకను వెడదామా, కారులో వెడదామా."

"ఎలా వెళ్లినా వెళ్ళవచ్చునండి—"

"మళ్ళీ ఎంత సేపట్లో తిరిగి వద్దాం?"

"ఎంత సేపట్లోనైనా తిరిగి రావచ్చు నండి—"

"పోనీ వెళ్ళడం మానేస్తే?"

"మానేస్తే మానెయ్యవచ్చునండి—"

"అయినా, కాస్సేపు అలా తిరిగి వస్తేనే మంచిదేమో."

"మంచిదే కావచ్చునండి—"

"అయితే వెడదామా?"

"వెడితే వెళ్ళొచ్చునండి—"

"శేషయ్యా! దేవికూడా మనతోబాటు షికారుకి వస్తుందేమో?"

"వస్తే రావచ్చునండి—"

"ఆవిణ్ణికూడా మనతోబాటు కాస్త అలా చల్లగాలిలో తిరగనీయడం మంచిదే కదూ."

"మంచిదే కావచ్చునండి—"

"అయితే మనం 'మేము షికారుకు వెడుతున్నాం—వస్తే రావచ్చును' అని దేవికి కబురు చెయ్యాలి కదూ?"

"చెయ్యవచ్చునండి—"

"మనం కబురుచేసిన పిమ్మట ఆవిడ వస్తే వస్తానంటుంది, లేకపోతే రానం టుంది—అంతేకాదూ?"

"అంతేనండి—"

"వాస్తానంటే కూడా తీసుకు వెడతాం—?"

"అంతేనండి—"

"రానంటే తీసుకువెళ్ళం—ఏం?"

"అవునండి—"

"దేవికూడా వస్తే కారుమీద వెడితే బాగుంటుందా, కాలి నడకను వెడితే బాగుంటుందా?"

"ఎలా వెళ్ళినా బాగానే వుంటుం దండీ—"

"అయినా కారుమీద వెడితేనే బావుం దేలా వుంది; దేవి పాదాలు శ్రమకు అల వాటు పడినవి కావు—ఏమంటావ్ శేషయ్యా?"

"మీరు చెప్పింది నిజమేనండి—"

"రైట్! అయితే డ్రైవరుకి కబురు చెయ్యి, కారు తీసుకురమ్మని?"

"అతనింకా వచ్చివుండడండి—"

"ఎక్కడికి వెళ్లాడూ?"

"దేవిగారిని గాలి షికారుకి తీసికెళ్ళా డండి?"